క్లుప్తంగా

కవి కోలాటికి నంది పురస్కారం



అంబేడ్కర్ సాహితీ వేదిక అధ్యక్షుడు కోలాటి చినపెద్దిరాజుకు నంది పురస్కారం అందిస్తున్న సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి

పాలకొల్లు అర్బన్: శోభకృత్ నామ తెలుగు సంవత్సర ఉగాది నంది పురస్కారాన్ని పట్టణానికి చెందిన అంబేడ్కర్ సాహితీ వేదిక అధ్యక్షుడు కోలాటి చినపెద్దిరాజుకు నంది పురస్కారం అందుకున్నారు. రాజమహేంద్రవరంలోని రోటరీక్లబ్ ఆడిటోరియంలో ఫిలాంత్రపిక్ సొసైటీ, రాష్ట్ర భాషాభివృద్ధి మండలి సంయుక్తంగా ఆదివారం రాత్రి నిర్వహించిన వేడుకల్లో సినీ నటుడు ఆర్ నారాయణమూర్తి చేతుల మీదుగా నంది పురస్కారం అందుకున్నారు. రాష్ట్ర భాషాభివృద్ధి మండలి చైర్మన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, శ్రీశ్రీ కళా వేదిక అధ్యక్షుడు డా.కత్తిమండ ప్రతాప్, సంస్థ చైర్మన్ అద్దంకి రాజా తదితరులు పెద్దిరాజును సత్కరించి పురస్కారం అందజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రికి వితరణ



ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ వై.లక్ష్మణరావుకు నివాళులర్పిస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శనివారం దాతల సహకారంతో ఆరు మంచాలు, డిజిటల్ స్కానర్, కౌంటర్, ఇతర పరికరాలను అందజేశారు. ఇటీవల పట్టణంలో మృతి చెందిన డాక్టర్ వై. లక్ష్మణరావు జ్ఞాపకార్థం అతని కుమారుడు యర్రంశెట్టి కిరణ్‌కుమార్, లక్ష్మీసౌజన్య దంపతులు ఆసుపత్రిలో వైద్య పరికరాలు అందించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలని తద్వారా మెరుగైన వైద్యం అందుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో డాక్టర్ వై లక్ష్మణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ గంటా ప్రభాకర్, ఆసుపత్రి కమిటీ మెంబర్లు చెన్ను విజయ్, చినిమిల్లి గణపతి, ఎరుబండి రామ్మూర్తి, మండెల కుమార్, ఆకుల సుబ్బారావు, కొల్లి కొండ ప్రసాద్, రావి కుమార్, జక్కంపూడి కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఔషధాలపై జీఎస్టీని తొలగించాలి

సాక్షి, భీమవరం : ప్రజలకు అవసరమైన ఔషధాలను ప్రభుత్వాలు అందుబాటులోకి తీసుకురావాలని, ఔషధాలపై వేస్తున్న జీఎస్టీలను తొలగించాలని, కార్మిక వ్యతిరేక విధానాలపై, బహుళ జాతి కంపెనీలు అవలంబిస్తున్న చట్ట వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేయాలని ఎఫ్ఎంఆర్ఏఐ జాతీయ కార్యదర్శి సుబ్రాంన్షు భట్టాచార్యా పిలుపునిచ్చారు. భీమవరంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటెటివ్స్ యూనియన్ జనరల్ కౌన్సిల్ రెండో రోజు సమావేశాల్లో ఆదివారం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. కంపెనీలు మెడికల్ రిప్స్ హక్కులపై నిర్దాక్షిణ్యంగా దాడులు చేస్తున్నాయన్నారు. చట్ట వ్యతిరేకంగా ఒంటెద్దు పోకడలతో పని విధానాలను ప్రవేశపెడుతున్నాయని, విపరీతమైన పనిభారాన్ని వేస్తున్నాయని అన్నారు. కంపెనీలు కార్మిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాలలో ముందుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో రిప్స్ యూనియన్ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ యు.వి కృష్ణయ్య, ఎస్ శిరీష్ కుమార్, టి.కోటేశ్వరరావు, తెలంగాణ యూనియన్ కోశాధికారి దుర్గాప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి పేరంటాలమ్మ ఉత్సవాలు

ఉండి : మండలంలోని వెలివర్రులో వీరపేరంటాలమ్మ అమ్మవారి 70వ వార్షిక మహోత్సవాలను ఈ నెల 22 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంతెన రంగరాజు తెలిపారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో జాతర ఉత్సవాల పోస్టర్‌ను ఉత్సవ కమిటీ ప్రతినిధులు విడుదల చేశారు. చైర్మన్ రంగరాజు మాట్లాడుతూ ఉగాది పండుగను పురస్కరించుకుని అమ్మవారి జాతర మహోత్సవాలు వైభవంగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు. ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ఏలూరు తదితర జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు ఉత్సవాలకు తరలివస్తారన్నారు. కార్యక్రమంలో కళ్ళేపల్లి సతీష్‌రాజు, ముదునూరి కొండరాజు, ముదునూరి వీర్రాజు, రుద్రరాజు నాగసంజీవరాజు, ఆలయ మేనేజర్ రుద్రరాజు ఫణి రామకిశోర్ పాల్గొన్నారు.

వేగంగా హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనులు

- రూ 1.98 కోట్లుతో గోదావరి గట్టున నిర్మాణం
- అధునాతన సౌకర్యాలు ఏర్పాటు



హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనులు చేస్తున్న దృశ్యం

నరసాపురం: గోదావరి గట్టున కొండాలమ్మగుడి సమీపంలో ఉన్న హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ 1.98 కోట్లుతో అధునాతన సౌకర్యాలతో శ్మశానవాటిక నిర్మిస్తున్నారు. పట్టణంలో ప్రధానమైన ఈ శ్మశానవాటిక అధ్వానంగా తయారైంది. గత మున్సిపల్‌పాలకవర్గాలు ఈ సమస్యపై పట్టించుకోకపోవడంతో పరిస్థితి దారుణంగా మారింది. చుట్టూ చెత్త, దుర్గంధంతో దహనం చేయడానికి వచ్చే వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం కూర్చోవడానికి షెడ్డు గానీ, దహన సంస్కారాల అనంతరం స్నానాలు చేయడానికి సౌకర్యాలు లేవు. ఇక వర్షం వస్తే పరిస్థితి మరింత అధ్వానంగా మారుతుంది. ముఖ్యంగా శ్మశానవాటికకు వెళ్లే రోడ్డుమార్గం కూడా పాడైంది.

రూ 1.98 కోట్లుతో నిర్మాణం

స్థానికఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు చొరవతో శ్మశాన వాటికను స్మృతి వనం తరహాలో అభివృద్ధి చేయడానికి నిర్ణయించి పనులు మొదలు పెట్టారు. దహన సంస్కారాలు కోసం గ్యాస్‌తో మండే చితిని, పక్కన పుల్లలతో కాల్చే చితిని నిర్మిస్తున్నారు. రెండు షెడ్లులు, చుట్టూ ప్రహరీగోడ, గోదావరి వద్ద ప్రత్యేకంగా స్నానాల రేవు నిర్మిస్తున్నారు. శ్మశానవాటికకు వచ్చే రోడ్డును నిర్మిస్తున్నారు. పక్కనే ఉన్న స్థలాన్ని పార్కుగా అభివృద్ధి చేసి అందులో దహన సంస్కారాలకు వచ్చేవారు కూర్చోవడాని సిట్టింగ్, అలాగే మంచినీటి సదుపాయం ఏర్పాటు చేస్తున్నారు. పార్కులో పూల మొక్కలు, చెట్లు వేసి అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. వీటికి సంబంధించి పనులు వేగంగా సాగుతున్నాయి.

ఇబ్బందులు లేకుండా నిర్మాణం



హిందూ శ్మశాన వాటికను రూ 1.98 కోట్లుతో అభివృద్ధి చేస్తున్నాం. దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయి. దహన సంస్కారం కోసం గ్యాస్ ఆధారితయూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నాం. పక్కన అన్ని వసతులతో పార్కును అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. చుట్టూ ప్రహరీ కూడా నిర్మిస్తున్నాం. వర్షాకాలం నాటికి పనులు పూర్తవుతాయి. దాతల సహకారంతో వ్యాన్ కూడా ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నాం.

– బర్రి శ్రీవెంకటరమణ, మున్సిపల్ చైర్‌పర్సన్

బాధిత బాలుడికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

నరసాపురం రూరల్: మండలంలోని రాజుగారితోట గ్రామానికి చెందిన నాలుగు సంవత్సరాల వయస్సు కలిగిన రాయుడు ఆశీష్ దేహంపై వేడి నీళ్లు పడటంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. అప్పటి నుంచి కుటుంబ సభ్యులు చికిత్స చేయిస్తున్నారు. అయితే చికిత్స డబ్బు ఎక్కువ కావాడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆశిష్ తల్లిదండ్రులు మోహన్, నాగలక్ష్మిలకు ఆదివారం శ్రీ నేస్తం సేవా సమితి సమకూర్చిన రూ.40 వేల ఆర్థిక సాయాన్ని ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్రవీరన్న, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కారాధాకృష్ణ, కట్టా వేణుగోపాల కృష్ణ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి నాయకులు గుత్తుల వాసు, దొంగ లక్ష్మీ నరసింహస్వామి, బాలకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి

జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్



ఉల్లంపర్రు ఏఎస్ఆర్ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో జరిగిన గృహసారథుల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీచైర్మన్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా గృహ సారథులు పనిచేయాలని జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో విలీనమైన పోడూరు మండలంలోని 8 గ్రామాలకు చెందిన వైఎస్సార్ సీపీ గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల సమీక్షా సమావేశం ఆదివారం ఉల్లంపర్రులోని ఏఎస్ఆర్ ఐటీఐ కళాశాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలు సంక్షేమ ప్రజలకు అందించడానికి లంచాలు దండుకునేవారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే నిమ్మల నిజాలను కూడా అబద్ధాలు చేయడంలో సిద్ధహస్తుడన్నారు. తూర్పుకాపులతో పాటు 35 కులాలకు ఓబీసీ గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం త్వరలో జీవో విడుదల చేయడానికి సీఎం జగన్ ప్రత్యేక కృషి చేశారని ఆ విషయం తెలిసి అసెంబ్లీ గేటు వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఎమ్మెల్యే నిమ్మల డ్రామాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందకుండా జాప్యం జరగడానికి కూడా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వమే కారణమని శ్రీనివాస్ విమర్శించారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు రోజుకి అరగంట కేటాయించి వలంటీర్ల సహాయంతో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందకపోతే గ్రామ కమిటీ ద్వారా మండల కమిటీ దృష్టికి తీసుకువెళ్లి, వారి ద్వారా తన దృష్టికి తీసుకురావాలని శ్రీనివాస్ కోరారు. 2024లో పాలకొల్లు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయకేతనం ఎగురవేయడానికి అందరు సమష్టిగా కృషి చేయాలని కోరారు. జెడ్పీ ఫ్లోర్ లీడర్ గుంటూరు పెద్దిరాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అందించడంలో నిబంధనల మేరకు అనర్హులను తొలగిస్తుంటే తెలుగుదేశం, జనసేన విష ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న చెడు ప్రచారాన్ని గృహసారథులు తిప్పికొట్టాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ కలిదిండి గణపతిరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి, జిన్నూరు, పెనుమదం సొసైటీ అధ్యక్షులు పెన్మెత్స సూర్యనారాయణరాజు (డీటీడీసీ బాబు), కొర్రపాటి వీరాస్వామి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, వైస్ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ, పట్టణ గృహ సారథుల కన్వీనర్ ఎంఎస్ వాసు, వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వడ్లపాటి సురేష్, పాటంశెట్టి నాగరాజు పాల్గొన్నారు.

సకాలంలో చెల్లిస్తేనే వడ్డీ రాయితీ

నరసాపురం: నరసాపురం మున్సిపాలిటీకి చెల్లించాల్సిన ఆస్తి పన్ను బకాయిదారులు ఈ నెలాఖరు లోపుగా కడితే వడ్డీ పూర్తి రాయితీ ఇస్తామని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీనివాస్ చెప్పారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తి బకాయిలు చెల్లించిన వారికి ఇది వర్తిస్తుందని చెప్పారు. పన్ను బకాయిలు మీ సేవ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు, సచివాలయాల్లో చెల్లించవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పట్టణ వాసులకు సూచించారు.

ప్రకటన

నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పాలకొల్లు వారు వాకిర్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ పసుపులేటి వెంకట సూర్యనారాయణ తండ్రి వెంకటరత్నం మార్టగేజ్ చేయడానికి అంగీకరించారు. సదరు ఆస్తిపై ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నా ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో తెలియజేయవలెను. తరువాత వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు. భీమవరం సబ్‌రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నం.1686/2023, ఆర్.యస్.నం. 222/1బి లో [illegible]

పి.డి.యస్.వి.బాలాజీ, బి.కాం., బి.ఎల్., అడ్వకేటు, పాలకొల్లు. సెల్ : 94904 33732

ప్రకటన

నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పాలకొల్లు వారు వాకిర్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీమతి [illegible] వరలక్ష్మి భర్త యేసుబాబు మార్టగేజ్ చేయడానికి అంగీకరించారు. సదరు ఆస్తిపై ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నా ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో తెలియజేయవలెను. తరువాత వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు. [illegible] డాక్యుమెంట్ నం.2701/2022, ఆర్.యస్.నం. 191/9 [illegible]

పి.డి.యస్.వి.బాలాజీ, బి.కాం., బి.ఎల్., అడ్వకేటు, పాలకొల్లు. సెల్ : 94904 33732

ప్రకటన

నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పాలకొల్లు వారు వాకిర్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ [illegible] మార్టగేజ్ చేయడానికి అంగీకరించారు. సదరు ఆస్తిపై ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నా ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో తెలియజేయవలెను. తరువాత వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు. [illegible] డాక్యుమెంట్ నం.90/2013, ఆర్.యస్.నం. 356/10 [illegible] భీమవరం మండలం 242 చ.గ. [illegible]

పి.డి.యస్.వి.బాలాజీ, బి.కాం., బి.ఎల్., అడ్వకేటు, పాలకొల్లు. సెల్ : 94904 33732

నేడు స్పందన

నరసాపురం: స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తారు. ఉదయం 10.30గంటలనుంచి ప్రజల నుంచి ఫిర్యాదులు, విజ్ఞప్తులను సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ స్వీకరిస్తారని ఆదివారం సబ్‌కలెక్టర్ కార్యాలయం వర్గాలు తెలిపాయి. డివిజన్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటార, ప్రజలు తమ దరఖాస్తులు అందించాలని సూచించారు.

మావుళ్లమ్మకు బంగారం సమర్పణ

భీమవరం(ప్రకాశం చౌక్) : పట్టణ ఇలవేల్పు శ్రీమావుళ్లమ్మ అమ్మవారికి పట్టణానికి చెందిన అడబాల రాంబాబు 8 గ్రాముల బంగారాన్ని సమర్పించారు. వీరికి ఆలయ అధికారులు రసీదు, అమ్మవారి ప్రసాదాన్ని అందచేశారు.

ఎమ్మెల్యే నిమ్మల ఆరోపణలు హాస్యాస్పదం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తాతాజీ

పాలకొల్లు సెంట్రల్: అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా ఎలా ఆహ్వానించింది ఆధారాలతో చూపించినా ఇంకా గవర్నర్‌కు గౌరవం ఇవ్వలేదంటూ ఎమ్మెల్యే నిమ్మల చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం తాతాజీ తన కార్యాలయంలో విలేకరుతో మాట్లాడుతూ తూర్పుకాపులకు ఓబీసీ సర్టిఫికెట్ గురించి మాట్లాడుతున్న రామానాయుడు ఆ ఓబీసీ సర్టిఫికెట్‌ను ఎవరు రద్దు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. 2008లో వైఎస్ రాజశేఖరరెడ్డి తూర్పుకాపులు ఉత్తరాంధ్రలోనే కాదని ఎక్కడ ఉన్నా ఓబీసీ సర్టిఫికెట్ వర్తించాలనే ఉద్దేశంతో నాడు ప్రత్యేక జీవో జారీచేశారన్నారు. అనంతరం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత 2017లో ఆ జీవోను రద్దు చేశారని గుర్తు చేశారు. మరి నాడు అధికారంలో ఉండగా మాట్లాడలేని రామానాయుడు ఈ రోజు ప్లకార్డులు పట్టుకుని తూర్పుకాపుల ఓబీసీ సర్టిఫికెట్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. 2018లో గృహ లబ్ధిదారులకు పత్రాలు ఇచ్చి బ్యాంకుల్లో రుణాలు చేయించి అప్పుల పాలు చేసింది ఎవరని ప్రశ్నించారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు చెన్ను విజయ్, పెచ్చెట్టి కృష్ణాజీ, బెజ్జవరపు నాగరాజు, పిల్లా శ్రీను, జోగి వడ్డికాసులు, కాపిశెట్టి శ్రీను, జోగాడ ఉమామహేశ్వరరావు, రేలంగి శ్రీను, త్సవటపల్లి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మార్పీఎస్ చలో ఏలూరు



ఇలపకుర్రులో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల కోకన్వీనర్ పసుపులేటి చినబాబు

యలమంచిలి: పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించే దిశగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తునట్లు ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల కో-కన్వీనర్ పసుపులేటి చినబాబు చెప్పారు. యలమంచిలి మండలం ఇలపకుర్రులో ఆదివారం కరపత్రాలను పంపిణీ చేశారు. మాదిగ సోదరుల్లో చైతన్యం తెచ్చేందుకు సోమవారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జరిగే సమావేశానికి వస్తున్నట్లు ఈ సమావేశానికి మాదిగలంతా పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యార్లగడ్డ రత్నంరాజు, నాయకులు నామవరపు కృపానాథం, ఈతకోట మోసేను, ఎస్ శ్రీనివాస్, యార్లగడ్డ సాగర్, యార్లగడ్డ లోగేంద్రనాథ్, ముప్పిడి రవితేజ, మాదాసి రాఘవ, ముప్పిడి చిన్నిబాబు, ముమ్మిడివరపు ప్రవీణ్, మాలవరపు మహేష్, మాదాసు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ముఖదారమ్మ ఉత్సవాల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అచ్చుగట్లపాలెం చిత్రావి చెరువు గట్టున కొలువై ఉన్న శ్రీ ముఖదారమ్మ ఆలయంలో అమ్మవారి ఉత్సవాలు ఈ నెల 22వ తేది ఉగాది నుంచి 28 వరకూ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో కమిటీ సభ్యులు అమ్మవారి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ నెల 22న ఉగాది నాడు పుట్టింటి వారితో, 23న కమిటీ వారిచే రెండు రోజులు అమ్మవారి జాతర మహోత్సవాలు జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మండెల రజనీ, సెక్రటరీ కుంపట్ల రాజా, ట్రెజరర్ చెక్కా కృష్ణ, సిహెచ్. గణపతి, కె.నాగేశ్వరరావు, ఆర్.శ్రీరామచంద్రమూర్తి, సీహెచ్ సుబ్రహ్మణ్యం, వి శ్రీనివాసరావు, కాశీ, బాబీ, ఎ.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు చేయించుకోడానికి కిక్కిరిసిన ప్రజలు

పాలకొల్లు సెంట్రల్: సమాజానికి సేవ చేయాలనే ఆలోచన కలగడం కూడా ఓ అదృష్టమని పట్టణ సిఐ డి రాంబాబు అన్నారు. ఆదివారం స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాలులో ఏపీఎస్ అకాడ మీ చికాగో యునైటెడ్ స్టేట్స్ వారి సౌజన్యంతో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఐ రాంబాబు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య సేవలు వల్ల అతి సామాన్యులు సైతం దూర ప్రాంతాలకు వెళ్లకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు మాట్లాడుతూ ఈ శిబిరంలో గుండె, కిడ్నీ, న్యూరాలజీ, మూత్రకోశ వ్యాధులకు చెందిన వైద్యులు 437 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ జిల్లా గవర్నర్ శనగన కృష్ణమూర్తి, సెక్రటరీ షేక్ ఫీర్‌సాహెబ్, పోతుల ఉమా శంకరరావు, మానెం బసవరాజు, జవ్వాజి కల్యాణ్, ఆదుర్తి రాధాకృష్ణ, మేడికొండ రామదాసు పాల్గొన్నారు.

రూ.5 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



మట్టపర్రు మాజీ సర్పంచ్ తంగెళ్ల పురుషోత్తం కుమారుడుకి రూ.5 లక్షల చెక్కు అందిస్తున్న జెడ్పీచైర్మన్, ఎమ్మెల్సీ విజేత కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: ఆరోగ్యశ్రీ వర్తించని అనేక మంది రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తూ ఆ కుటుంబాలను ఆర్థిక వెసులుబాటు కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్సీ విజేత కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం పోడూరు మండలం మట్టపర్రు గ్రామ మాజీ సర్పంచ్ తంగెళ్ల పురుషోత్తం కుమారుడు శంకర శ్రీనివాస్‌కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషోత్తం కుటుంబానికి ఏ అవసరం ఉన్నా పార్టీ తరపున ఆదుకుంటామని శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోడూరు ఎంపీపీ సబ్బితి సుమంగళి, జడ్పీ ఫ్లోర్ లీడర్ గుంటూరు పెద్దిరాజు, పార్టీ మండల కన్వీనర్ కలిదిండి గణపతిరాజు, వైస్ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ, గ్రామ పార్టీ నాయకులు కొల్లాబత్తుల రవిబాబు, కుసుమ శుభాకర్, నేలపాటి రత్నరాజు, పెచ్చెట్టి ముత్యాలు, జుత్తిగ పెద్దిరాజు, వాస్కూరి లక్ష్మీదుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మారెమ్మ జాతర

పాలకోడేరు : పాలకోడేరు గ్రామంలో గరువు వద్ద ఉన్న శ్రీ మారెమ్మ అమ్మవారి 49 వ వార్షిక జాతర మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటా అమ్మవారికి ప్రత్యేక పొన్పులు చలివిడి పానకాలు సారే చీరలు కావిళ్ల సమర్పించి భక్తిశ్రద్ధలతో తమ మొక్కులు తీర్చుకున్నారు. గరగ నృత్యాలు, ఆసాదుల విన్యాసాలు, శక్తి వేషాలు, కేరళ వాయిద్యాలు, కాంతారా వేషధారణలు మంగళ వాయిద్యాల నడుమ ఎంతో కనుల పండువగా మారెమ్మ వారి జాతర మహోత్సవం చేశారు.

జగన్ పాలనలోనే బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యం



మార్టేరు వైఎస్సార్ సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, మండల కన్వీనర్

పెనుమంట్ర: బడుగు, బలహీన వర్గాలకు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను నూరు శాతం అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి(వాసు) అన్నారు. ఆదివారం మార్టేరు వైఎస్సార్ జంక్షన్‌లో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్‌లకు అభినందనలు తెలియజేస్తూ స్థానిక సంస్థల సభ్యులకు కృతజ్ఞతా పూర్వక సభ నిర్వహించారు. మార్టేరు వైఎస్సార్ సీపీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో వాసురెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లోనే కాక రాజకీయ , నామినేటెడ్ పదవులలో కూడా మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యేచెరుకువాడ శ్రీరంగనాథరాజు నాయకత్వంలో ఆచంట నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటను సీఎం నిలబెట్టుకుని ఇక్కడ నాయకుల తల ఎత్తుకుని తిరిగేలా చేశారన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఎమ్మెల్సీలుగా ఎన్నికైన వంకా రవీంద్రనాథ్, కవురు శ్రీనివాసులకు అభినందనలు తెలిపారు. ముందుగా సెంటర్‌లో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు, మాజీ కన్వీనర్ సత్తి విష్ణుకుమార్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు చిర్ల సత్యనారాయణరెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లం భాస్కరరెడ్డి, మాజీ అధ్యక్షులు కొవ్వూరి బ్రహ్మజీరెడ్డి, జిల్లా కార్యదర్శి సత్తి వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కర్రి అనురాధ, గుడిమెట్ల లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.